www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
27 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవినీతి సొమ్ము

- దాచుకోవడంపైన ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు
- ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

2



## మాయమాటల మల్లన్నను నమ్మవద్దు

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఆర్ఎన్ఎస్ మరియు మారుతీ నగర్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాలుగొన్న ఆయన , BRS ప్రభుత్వం మరియు మల్లారెడ్డి మీద విరుచుకుపడ్డారు.

2





## బీఎస్పీ అభ్యర్థి 'నీలం' కు జై కొడుతున్న జనం

### భారీ ఓట్లు రాబట్టేందుకు నీలిరంగు నేత వ్యూహం

- చాప కింద నీరులా దూసుకెళ్తున్న నీలం మధు ప్రచారం
- ప్రధాన పార్టీల అభ్యర్థులకు వెంటాడుతున్న భయం

**పటాన్ చెరు-విశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు జనం జై కొడుతున్నారు. నీలం మధు ప్రచారానికి ప్రజలు ఊరూరా బ్రహ్మరథం పడుతున్నారు. జన స్వాగతంతో ప్రచారంలో ఆయన దూసుకుపోతున్నారు. పల్లె పల్లెలో, గల్లి గల్లీలో జనాదరణతో ప్రజల నుంచి భారీ ఎత్తున మద్దతు లభిస్తుండడంతో ఆ పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. భారీగా ఓట్లు రాబట్టేందుకు నీలం మధు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పక్కా ప్రణాళికతో ప్రచారం నిర్వహిస్తున్నారు. చాప కింద నీరులా బీఎస్పీ ప్రచారం దూసుకెళ్తోంది. నీలం మధు ప్రచారానికి వస్తున్న ఆదరణతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు భయం వెంటాడుతోంది. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం నిర్వహిస్తుండగా, నీలం మధు తన గెలుపు ఖాయమంటున్నారు.

**కిష్టారెడ్డి పేట్, పటేల్ గుడాలో నీలం మధు ప్రచారం..**

పటాన్ చెరు నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆదివారం అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట, పటేల్ గూడాలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో రోడ్డు షోలు నిర్వహించిన నీలం మధుకు ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. క్రేన్ల ద్వారా భారీ గజమాలలు వేశారు. మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. నీలం మధుకు తిలకం దిద్ది హారతులతో స్వాగతించారు.

ఈ సందర్భం గా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన నీలం మధు అన్న పది



భరోసాలతో అన్ని వర్గాల ప్రజల అభివృధితో పాటు నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, నీలం మధు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



**బీఎస్పిలో చేరిన యువకులు..**

పటాన్ చెరు నియోజకవర్గం బీరంగూడ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన యువకులు బీఎస్పిలో చేరారు. పార్టీలో చేరిన రాజేంద్ర ప్రసాద్, క్రాంతి, దిలీప్, మనోహర్, శ్రీనివాస్, తుకారాం, శ్రీనాధ్, వసంత్, ప్రభు, లడ్డు, రాఘవ, ప్రశాంత్, రాము, సిరాజ్, శ్రీను, రమేష్, దినేష్, సందీప్, రాము, శ్రీరామ్, చరణ్, కార్తీక్, విష్ణు తదితరులకు నీలం మధు ముదిరాజ్ నీలిరంగు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఎన్సీసి క్యాడేట్స్ సేవలు ఎనలేనివి

ఎన్సీసి క్యాడేట్స్ జాతీయ సేవాల్లో రాణిస్తూ, వివిధ సందర్భాల్లో విపత్తుల వేళా దేశానికి బాధితులు అండగా సేవాలు అందించడం హర్షణీయం అని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పల.లక్ష్మి నారాయణ అన్నారు.

5



## అభివృద్ధి చేయకుంటే ఆరునెలల్లో రాజీనామా చేస్తా

మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలను ఎల్లవేళలా టోకుగా కొనుగోలు చేయగలను అనే దరిద్రపు ఆలోచనతో మల్లారెడ్డి చేస్తున్న రాజకీయాలను బొందపెట్టి నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురవేయడం కాయమని బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

5



## అహంకార బిఆర్ఎస్ పరిపాలనను అంతమొందించాలి

### కేఎం ప్రతాప్ గౌడ్

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ, మారుతినగర్, నంద నగర్, గాంధీనగర్‌లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.యం. ప్రతాప్ మాట్లాడుతూ దుష్ట అహంకార పరిపాలనను అంతమొందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్

..మిగతా | 2 | లో



## పార్టీలకతీతంగా రెడ్డి వెలమలను ఓడించండి

బీసీలను గెలిపించండి ... తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రో. గాలి వినోద్ కుమార్ పిలుపు

2

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవినీతి సొమ్ము





- దాచుకోవడంపైన ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు - ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**మేడ్చల్, విశాలభారతి:** బిసివై పార్టీ జాతీయ అద్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ రాకతో జనమయం ఐన మేడ్చల్ పట్టణం,బి.సి.వై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ కి ఘన స్వాగతం పలికిన మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్. నియోజకవర్గంలో బి.సి.వై.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లుకి మద్ద తుగా భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ పాల్గొ న్నారు. వారికి నియోజకవర్గ అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం
అశేష జన సంద్రోహం మద్య మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచీ వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలి నిర్వహించారు .ఈ రోడ్ షో మేడ్చల్ నియోజ కవర్గం బీఆర్ఎస్, బిజెపి మరియు కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు పుట్టించే విధంగా సాగిందని అన్నారు. ఈ సందర్భంగా బి.సి.వై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రాంచంద్రయాదవ్ మాట్లాడుతూ అధికార అహంకారం తల కెక్కిన మంత్రి మల్లా రెడ్డి ని మేడ్చల్ ప్రజలు ఓడించడం కాయం అని ధోరల పాలనలో బీఆర్ఎస్ నాయకులు తప్ప ఏ ఒక్క పేద కుటుంబం లబ్ది పొందలేదని మల్లారెడ్డిని నమ్మి పదేళ్లు మేడ్చల్ లో అధికారం ఇస్తే ప్రజలు కష్టపడి సంపాదిం చిన డబ్బుని కళాశాలు పెట్టి విద్యా పేరుమీద, హాస్పిటల్స్ పెట్టి వైద్యం పేరుతో దోచుకొని పది అడుగుల రోడ్ వేసిన దాఖలాలు, నియోజకవర్గం లో ఎక్కడా లేవు, కనీసం మైసమ్మగూడాలో తన హాస్టల్స్ చుట్టూ ఉన్న డ్రైనేజీనీ శుభ్రం చేయించలే దు , అనేక గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేసారని ప్రశ్నిస్తే దాడులు చేసే నీచమైన స్థితికి స్తానిక ఎమ్మెల్యే దిగజారి పోయారని ఓటు అనే ఆయుధంతో ఆయనపై ఎదురు దాడి చేద్దామని అయన తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. అవినీతి సొమ్ము దాచుకోవడం పైన ఉన్న శ్రద్ద ప్రజాసమస్యలపై లేదని ఈ స్థానిక ఎమ్మెల్యేకు, ప్రజ సమస్యలు గాలి కొదిలేసారని పెన్షన్లు రాక రేషన్ కార్డు లేక కనీసం తల దాచుకోవడానికి ఇల్లు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నార ని బి.సి.వై ప్రభుత్వం రాగానే వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటే శ్వర్లు యాదవ్ మాట్లాడుతూ మల్లారెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా మంత్రిగా, ఉండి ఈ నియోజకవర్గా నికి చేసింది ఏమి లేదని, భూ దందాలు చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించి ఆ డబ్బుతో ప్రజల ఓట్లను కొనడానికి వస్తున్నాడని ఎన్నికలు ప్రజా స్వామ్యానికి దోరలకు సాగుతున్న ఎన్నికలు అని నిజాయితీగా ఓట్లు వేసే దమ్ము మీకుంటే నిస్వా ర్ధంగా సేవ చేసే ధైర్యం నాకుందని, నాకు ఒక్క అవకాశం కల్పిస్తే ఈ మేడ్చల్ జిల్లాను దేశానికే ఆదర్శ జిల్లాగా అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రజ లకు హామీ ఇచ్చారు. ఇంటింటికి చేరుకు రైతు గుర్తును పరిచయం చేసి ప్రజా మద్దతు కూడ గడతం అని ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా బోందపెడతాం అన్నారు. ఈ పార్టీల ప్రజా వ్యతి రేక విధానాలతో విసుగు చెందిన ప్రజలు బి.సి. వై పార్టీ వైపు చూస్తున్నారని వీరందరి మద్దతుతో మేడ్చల్ లో బి.సి.వై పార్టీ జెండా ఎగరబోతుంద ని మల్లా రెడ్డిని ఇంటికి సాగడంపడానికి మేడ్చల్ ప్రజలు సిద్దంగా ఉన్నారని మల్లా రెడ్డి ని నియో జకవర్గం నుండి తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అయన హెచ్చరించారు. విజ్ఞాన వంతులైన మేడ్చల్ ప్రజలు విద్యా వంతుడునైన నా వైపే ఉన్నారన్నారు. ప్రతి ఎన్నికలలో విలక్షణ మైన తీర్పు ఇచ్చే మేడ్చల్ ప్రజలు ఈ సారి బి .సి.వై పార్టీ వైపు చూస్తున్నారని యువత, నిరుద్యోగులు ,మహిళలు,అన్ని వర్గాల ప్రజలు విద్యావంతులైన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఈసారి తన గెలుపు కాయమని అయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు అంజియా దవ్, సత్యయాదవ్ వెంకట్ యాదవ్, సాయిము దిరాజ్, నితీష్ రెడ్డి, పవన్ కుమార్, పా.షా సర స్వతి, పార్టీకార్యకర్తలు, మహిళలు యువకులు పాల్గొన్నారు







# అహంకార బిఆర్ఎస్ పరిపాలనను అంతమొందించాలి

- కేఎం ప్రతాప్ గౌడ్



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ, మారుతిన గర్, నంద నగర్, గాంధీనగర్‌లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశా ల్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.యం. ప్రతాప్ మాట్లాడుతూ దుష్ట అహంకార పరిపాలనను అంతమొందించాల న్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. వి శాల్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది, కానీ అది నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. అన్నీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ మాటల గారడీతో ప్రజల్ని మభ్యపెడుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కావున ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంతరెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో 127 రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు పెరిక శివ, మాజీ వార్డు సభ్యులు పాషా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు మియా, గౌస్, మేకల యల్లయ్య, పాషా, శంకర్, అఖిల్, బుచ్చి రెడ్డి, మదన్‌గౌడ్, యూసుఫ్, అల్తాఫ్, కుమార్, భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్య క్షుడు అల్లాబక్ష్ తదితరులు పాల్గొన్నారు.



# మాయమాటల మల్లన్నను నమ్మవద్దు

- ఉన్న సమస్యలను పరిష్కరించకుండా.. ప్రభుత్వం కొత్త సమస్యల తెరతీస్తుంది..
- 30 సంవత్సరాలుగా లేని వాక్ఫ బోర్డు ఇప్పుడు ఎలా వచ్చింది.
- తోటకూర వజ్రేష్ యాదవ్

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఆర్ఎ న్ఎస్ మరియు మారుతీ నగర్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాలుగొన్న ఆయన , BRS ప్రభుత్వం మరియు మల్లారెడ్డి మీద విరుచుకుపడ్డారు. 3040 సంవత్సరాలుగా లేని వక్ఫ బోర్డు సమస్య ఇప్పుడేల వచ్చింది అని మండిపడ్డారు . 10 సంవత్సరములుగా చూపని పారిష్కారం ఇప్పుడెలా చూపిస్తారని , అధికారం ఉన్నపుడు చెయ్యనోడు మల్ల అధికారం ఇస్తే ఎలా చేస్తాడో ఒకసారి ప్రజలు ఆలోచించాలి అని అన్నారు.మాయ మాటలు చెప్పి ప్రజలని మల్లా రెడ్డి మబ్బే పెడుతున్నారని , వక్ఫ బోర్డు సమస్య కి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ చూపిస్తుంది అని భరోసా ఇచ్చారు.



# పార్టీలకతీతంగా రెడ్డి వెలమలను ఓడించండి

- బీసీలను గెలిపించండి
- తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రో. గాలి వినోద్ కుమార్ పిలుపు



**సికింద్రాబాద్,విశాలభారతి:** పార్టీలకతీతం గా తమ జనాభా కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేస్తున్న రెడ్డి వెలమలను ఓడించండి ఆ సీట్లలో పోటీ చేసే బీసీలను గెలిపించండి 2023 లోనే బీసీ ముఖ్యమంత్రిని సాధిద్దాం అనే నినాదంతో బీసీలంతా ఐక్యంగా పనిచేయాలని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఆదివారం తార్నాక లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బర్రెలక్కకు ఉన్న సోయి బీసీలకు ఉంటే బీసీలు ఏనాడో ముఖ్యమంత్రి సాధించేవారని కనీసం ఈ ఎన్నికలలోనైనా బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించి బీసీ ముఖ్యమంత్రిని సాధించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్ సీనియర్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ముఖ్య మంత్రి కాకపోవడానికి బీసీల అనైక్యత కారణమ ని కనీసం ఈ ఎన్నికల్లోనైనా ఐక్యంగా బీసీలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేర్ పల్లి నాగేశ్వరరావు నంది కంటి సాయికుమార్ అర్జున్ యాదవ్ భాస్కర్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం,
27 నవంబర్ 2023
హైదరాబాద్

# కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్ష్మి కాంత్ సునీల్



**ముషీరాబాద్,విశాల భారతి:** బిజెపి అవలంబిస్తున్న వైఖరి నచ్చకనే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరానని ముషీరాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు సిహెచ్ సునీల్ పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని ఓ హోటల్లో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా పార్టీలో ఏ బాధ్యతలు ఇచ్చిన సమర్ధవంతంగా నిర్వహించి పార్టీకి సేవ చేసి, అభివృద్ధి కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్న తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అని చెబుతున్న బిజెపి అదే బీసీ అధ్యక్షుని అధిష్టానం తొలగించి బిజెపిని ప్రజలకు దూరం చేసిందని విమర్శించారు. అధ్యక్ష పదవి నుండి బీసీని తొలగించి బీసీ ముఖ్యమంత్రి అంటే ఎవరైనా నమ్మే పరిస్థితి లేదన్నారు. క్రమశిక్షణ గల బిజెపి పార్టీ క్రమం తప్పుతుందని అందుకే బిజెపిని వీడి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరానని, ముషీరాబాద్ లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.



# కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులకు విసిపి మద్దతు..

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమిలోని కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులకు విముక్త చిరుతల పార్టీ మద్దతును ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని, పదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. అందుకే ఈ బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా సనాతన ఫాసిస్టు పాలన చేస్తున్న బిజెపి కులం పేరుతో తెలంగాణలో రాజకీయం చేస్తుందని విమర్శించారు. వర్గీకరణ పేరుతో మాదిగలను, బిసి సిఎం పేరుతో బిసిలను ఆకర్షించాలని చూస్తుందన్నారు. మాదిగలు, బిసిలు మోసపోవద్దని ఆయన సూచించారు. విసిపి ఆంధ్ర రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ సెట్ జీ భట్ జీ పాలన కొనసాగిస్తున్న బిజెపిని, బ్రాహ్మణిజం క్యాపిటలిజం రెండిటీకి ప్రతినిధిగా వున్న బిఆర్ఎస్ ను ఓడించాలని ప్రజలను కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వాగ్గేయకారుడు గద్దర్ కూతురు జివి వెన్నెలను గెలిపించాలని విసిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో విసిపి జనరల్ సెక్రటరీ చెరిపెల్లి ఆనంద్, అధికార ప్రతినిధి శ్యామ్, రాష్ట్ర సెక్రటరీలు చొప్పర కోటేశ్వరరావు, వెంకటేశ్ యాదవ్, కోశాధికారి దానబోయిన రవి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల అనిల్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవీందర్, ఆంధ్రప్రదేశ్ ప్రచార కార్యదర్శి పి.శ్రీనివాసులు, జిమనోహార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ మద్యం సీసాలు

**మేడ్చల్, విశాలభారతి:**



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నవనీత వారి సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు గుండ్లపోచంపల్లి మున్సిపల్ మరియు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో గుండ్ల పోచంపల్లిలో దొడ్ల నవీన్ కుమార్ ఇంట్లో 43 మద్యం సీసాలు మరియు మేడ్చల్ పట్టణంలోని చెరువుకొమ్ము సాయి కమల్ ఇంట్లో 96 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సందర్భంగా సిఐ నవనీత మాట్లాడుతూ ఎవరైన అక్రమంగా మద్యం అమ్మిన తరలించిన చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని గారు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు రాఘున, యూసుఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# కెసిఆర్ పాలనలోనే మహిళలకు గౌరవం దక్కింది

- **కోడలుకు మూడు వేలు అత్తకు ఐదు వేలు.**
- **మంత్రి మల్లారెడ్డి**

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే మహిళలకు గౌరవం దక్కిందని కోడలుకు 3 వేలు, అత్తకు 5 వేలు ఇస్తామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో భారీ ర్యాలీలో కోడలు ప్రీతి రెడ్డితో, కలిసి ఆయన పాల్గొన్నారు. మహిళను ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ హయాంలో అన్ని స్కామిలే అని అన్నారు, రేవంత్ రెడ్డి మేడ్చల్ జిల్లాకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. మంది ప్లాట్లు అమ్మి ఎమ్మెల్యే అవుతావా నాలా కష్టపడి అవ్వాలని హితువు పలికారు.ఈ నెల 30 న ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఈవీఎమ్ డెమో మెషిన్ తో ఓటర్లకు అవగాహన

జ్యోత్స్నా శివా రెడ్డి

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కొంపల్లి మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈవీఎమ్ డెమో మెషిన్ తో ఓటింగ్ ప్రక్రియ గురించి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈవీఎమ్ డెమో మెషిన్ ను చూపించి సీరియల్ నెంబర్ 4 హస్తం గుర్తు,కోలన్ హనుమంత్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. మీ ఓటు అభివృద్ధికోసం రేపటి భవిష్యత్తు కోసం అని ఆలోచించి నిర్ణయం తీసుకోండి. పదేండ్ల ఆహంకారం పోవాలి, పదేండ్ల విధ్వంసం ఇక ఆపాలి..కాంగ్రెస్స్ పార్టీ కి ఓటు వేసి గెలిపించుకుందాం మన జీవితాలను ఆనందమయం చేసుకుందాం అని జ్యోత్స్నా శివ రెడ్డి అన్నారు . అదే విధంగా ఈ నేల 30 వ తేదీన తెలంగాణ శాసనసభకు జరిగే ఎన్నికలలో ఈవీఎం లు పూర్తి గా చెక్ చేసుకోవాల్సిన అవసరం మన పార్టీ బూత్ ఏజెంట్ల పైన ఉందని తెలిపారు. ఎలక్షన్ కి ఒక రోజు ముందు అనగా 29న సాయంత్రం 5 గంటలకు పోలింగ్ బూత్ కి వెళ్లి ఎన్నికల ప్రెసిడింగ్ ఆఫీసర్ ని కలిసి ఏజెంట్ పాస్ తీసుకోవాలని అన్నారు. మన బూత్ ఏజెంట్లు 6 గంటలకే మాక్ పోలింగ్ ద్వారా ఈవీఎం టెస్ట్ చేసుకోవాలని మాక్ పోలింగ్ ద్వారా కనీసం 100 ఓట్లు వేసి తరువాత రిజల్ట్ చెక్ చేయాలని అన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**మేడ్చల్ , విశాలభారతి:**

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లో మున్సిపల్ అధ్యక్షుడు ఉశిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నైబర్హుడ్ కమ్యూనిటీలో బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి అవినీతి లేని స్వచ్ఛమైన పాలనను అందిస్తామని కమ్యూనిటీ వాసులందరూ బిజెపికి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ అమరంమోహన్ రెడ్డి, నాలుగవ వార్డ్ కౌన్సిలర్ అమరం సరస్వతి, 9వ వార్డు కౌన్సిలర్ సముద్రాల హంసరాణి, జిల్లా కిసాన్ మోర్చా



ఉపాధ్యక్షులు సముద్రాల కృష్ణ గౌడ్, కమ్యూనిటీ ప్రెసిడెంట్ కిషోర్, తులసి, మహేష్, మాధవి, పావని, మాధవి, బిజెపి నాయకులు రవీందర్ గౌడ్, శ్రీధర్, సురేందర్, నరేష్, నవీన్, మహేష్, అశోక్, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.





# మహిపాల్ రెడ్డి అవినీతిపరుడు, అక్రమార్కుడు

- సీఎం కేసీఆర్ భూబకాసురుడు, కుంభకర్ణుడు
- ఇలాంటి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే అవసరమా?
- కేసిఆర్ లక్షల కోట్లు దోచుకుండు.. వేల ఎకరాలు ఆక్రమించిండు
- మహిపాల్ రెడ్డి వేల కోట్లు సంపాదించిండు
- 2014 కంటే ముందు ఆస్తులు, స్థితిగతులేంది ఆలోచించండి
- కాట శ్రీనివాస్ గౌడ్ వెంట ధర్మం.. మహిపాల్ రెడ్డి వైపు అధర్మం ఉంది
- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సే.. అభివృద్ధి చేసింది కాంగ్రెస్సే
- ఇస్నాపూర్ రోడ్ షోలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అత్యంత అవినీతిపరుడని, అక్రమంగా రూ.వేల కోట్ల ఆస్తులు సంపాదించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ ప్రచార రోడ్డు షో కార్యక్రమానికి హాజరై కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రోడ్డు షోకు వేలాదిగా జనం తరలిరావడంతో ఇస్నాపూర్ చౌరస్తా జన సంద్రంగా మారిపోయింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని దగ్గర నాయకులు, అక్రమంగా సంపాదించిన భూములు, వేలకోట్ల రూపాయల అక్రమ సంపాదన ఉండొచ్చు కానీ ప్రజల మద్దతు లేదన్నారు. 2014 కంటే ముందు మహిపాల్‌రెడ్డి ఆస్తులు, స్థితిగతులను ఆలోచించాలని ప్రజలను కోరారు. కాట శ్రీనివాస్‌గౌడ్ వైపు ధర్మం ఉంటే.. మహిపాల్ వైపు అధర్మం ఉందని అభిప్రాయ పడ్డారు. మహిపాల్ రెడ్డి తన తమ్ముడితో సహా వారు చేస్తున్న దౌర్జన్యం మీ అందరికీ తెలిసిందేనని చెప్పారు. కాట శ్రీనివాస్‌కు అశేష జనాధారన ఉందని, ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు. డిసెంబరు 9న ఎల్బీ స్టేడియంలో 9.30 గంటలకు ఇందిరమ్మ రాజ్యం రాబోతోందని, ఈ ఉత్సాహం ఇలాగే కొనసాగాలని తెలిపారు. సీఎం కేసీఆర్ భూ బకాసురుడని కుంభకర్ణుడన్నారు. కేసీఆర్ లక్షల కోట్లు దోచుకుంటున్నాడని, వేల ఎకరాల భూములు అక్రమించుకుంటుండని ఆరోపించారు. కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రి, మహిపాల్ రెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు అవసరమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అక్రమంగా సంపాదించిన డబ్బులతో జరగబోయే ఎన్నికల్లో అవసరమైతే ఓటుకు పది వేలు ఇచ్చి కొంటాడని అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే నాంపల్లి దర్గా, బిర్లా మందిర్ మెట్ల మీద కేసీఆర్ కుటుంబం బిచ్చమెత్తుకుని బతికేటోళ్లని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని, అక్కడ కేసీఆర్‌ను, ఇక్కడ మహిపాల్‌రెడ్డిని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలో 1100 పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత ఇందిరమ్మదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందంటూ కేసీఆర్ అంటున్నాడని, కేసీఆర్ సొంత గ్రామమైన చింతమడకకు రోడ్లు, నీటి సౌకర్యంతో కేసిఆర్ చదువుకున్న బడిని సైతం కాంగ్రెస్ కట్టించిందంటూ చెప్పుకొచ్చారు. స్థానికంగా ఉన్న ట్రిపుల్ ఐటీని కాంగ్రెస్ ఇచ్చిందని, హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చి.. ఓఆర్ఆర్, ఫార్మా కంపెనీలు, కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడం.. వ్యవసాయ శాస్త్రవేత్తలను తయారు చేసింది కాంగ్రెస్ కాదా..? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి జరిగిందన్నారు. పదేళ్లు కేసీఆర్‌ను తెలంగాణను లూటీ చేశారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే గ్యారంటీలను అమలు చేస్తామని, జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, కాట శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కోరారు.



# అంజన్ కుమార్ యాదవ్ ను గెలిపిస్తాం

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి సిహెచ్ పర్వతాలు.**

**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సంకల్పంతో ప్రచారం చేస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి సిహెచ్ పర్వతాలు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో ఏర్పాటు చేసిన సభలో ఇతర పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారెంటీ ల కరపత్రాలను అందజేసి పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సంకేతాన్ని వివరించాలని అంజన్ కుమార్ యాదవ్ వారికి దిశా నిర్దేశం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ యాదవ్, రాములు, బివిల్ఎన్ వర్మ, విక్కీ, రాజేష్, సన్నీ రాజ్, పివి రావు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేయకుంటే ఆరునెలల్లో రాజీనామా చేస్తా

- బాండ్ పేపర్ రాసిచ్చిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి
- ఏనుగు సుదర్శన్ రెడ్డి




**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలను ఎల్లవేళలా టోకుగా కొనుగోలు చేయగలను అనే దరిద్రపు ఆలోచనతో మల్లారెడ్డి చేస్తున్న రాజకీయాలను బొందపెట్టి నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురవేయడం కాయమని బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ వార్డులో స్థానిక కౌన్సిలర్ లావణ్య హన్మంత్ రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన ప్రచారంలో స్థానిక ప్రజల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దున్నపోతు మీద వాన పడ్డట్టు అన్న చందంగా మల్లారెడ్డి గిర్మాపూర్ ప్రజలను పట్టించుకోని కారణంగా అసంపూర్తిగా మిగిలిన రైల్వే బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయిస్తానని అదేవిధంగా మేడ్చల్ చుట్టుపక్కల ప్రాంతాల యువతకు అందని ద్రాక్షగా మారిన ఉన్నత విద్యాలయం డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయిస్తానని లేని యెడల రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చారు. మల్లారెడ్డి భూకబ్జాలకు భయపడి భూతల్లి కూడా తల్లడిల్లుతోంది అని ఆయన చెర నుండి నియోజకవర్గ ప్రజలకు విముక్తి కల్పించే విధంగా సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన తనకు పేద మధ్యతరగతి కుటుంబాల బాధలు తెలుసునని వారి ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పనిచేస్తూ తన సొంత ఆస్తులను అమ్ముకుని ప్రజా సేవ చేస్తున్నాను అని ప్రజలు తమ ఇంటి వాడిలా ఆదరించి తనను గెలిపిస్తారని మోడీ మానస పుత్రికలైన ఇళ్ల నిర్మాణం ఉచిత విద్య వైద్యం వంటి పథకాలను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేరవేసే ప్రధాన సేవకుడిలా నేను పనిచేస్తానని హామీ ఇచ్చారు ఈ యొక్క ప్రచారంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జానమ్మ శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, బిక్షపతి గౌడ్, అనిల్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, రామ్ రెడ్డి, విష్ణు గౌడ్, అరవింద్, బండి బాబు గౌడ్, పళ్ళబాయి శ్రీనివాస్ రెడ్డి, మురళి, ప్రకాష్ గౌడ్, శ్రిపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






# ఎన్సీసి క్యాడేట్స్ సేవాలు ఎనలేనివి

- ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మి నారాయణ
- ఎన్సీసీ దినోత్సవం సందర్భంగా 5కె,రన్,
- చెరువు శుభ్రం చేసిన క్యాడేట్స్

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఎన్సీసి క్యాడేట్స్ జాతీయ సేవాల్లో రాణిస్తూ, వివిధ సందర్భాల్లో విపత్తుల వేళా దేశానికి బాధితులు అండగా సేవాలు అందించడం హర్షణీయం అని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. ఆదివారం నేషనల్ క్యాడేట్ కార్ప్స్ 75వ,దినోత్సవం సందర్భంగా 3వ, బెటాలియన్ సైపబాద్ ఎన్సీసీ వారి ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల నుండి ఓయూ ఎన్సీసి గేట్ వరకు ఏర్పాటు చేసిన 5కె రన్ రిజిస్ట్రార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఓయూలో ల్యాండ్ స్కెప్ చెరువులో ఉన్న వివిధ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. సైఫాబాద్ ఎన్ సి సి క్యాడేట్స్ సేవాలు స్ఫూర్తి ని ప్రశంసలు కురిపించారు.అనంతరం 5కె,రన్ లో విజేతలకు 5 మందికి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ క్యాంపులకు ఎంపిక అక్కడ ప్రతిభ చాటిన క్యాడేట్స్ ను ప్రో.లక్ష్మి నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని స్ఫూర్తితో తీసుకొని మరింత మంది రాణించాలని సూచించారు. ఏర్పాట్లు చేసిన డా.పి. నరేశ్, ఆతిథులుగా గురుకులాల సేకరేటరీ డా. మల్లయ్య భట్, సైఫాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ. లక్ష్మణ్ నాయక్, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, లెఫ్టేనంట్ సంజీవ్, డాక్టర్ అరవింద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ,సిఐ డి.కిషన్ భూంరావు, శ్రీలక్ష్మి, 80 మంది కాడెట్లు పాల్గొన్నారు.



# మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కెసిఆర్

**ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్**

**కుత్బుల్లాపూర్ విశాలభారతి:** కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్ లో జరిగిన కాపు సంక్షేమ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమానికి ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం, అభ్యుదయం కోసం కృషి చేసిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్. కాపు సంక్షేమ భవనం కోసం హైటెక్ సిటీకి సమీపంలో 7 ఎకరాల భూమి కేటాయించిన మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్. మనకోసం, మన సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కేసీఆర్ కి మన సంపూర్ణ మద్దతుతో ఐక్యతను చాటుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నంబర్ పై ఓటు వేసి మరో మారు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మన, తమ బేధం లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని కాపు సంక్షేమ భవనం కోసం దేవేందర్ నగర్ లో 2000 గజాల స్థలం కేటాయించామని, ఎన్నికల అనంతరం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుందామని తెలియజేశారు. అనంతరం కాపు సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ అనునిత్యం మాతో ఉంటూ మా సంక్షేమం కోసం కృషి చేసే బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద కే మా మద్దతు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘం సభ్యులు పరస పరమేశ్వరరావు, భగవాన్, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ కాపు సంక్షేమ సంఘం నాయకులు ఎం.ఎస్. వాసు, హెచ్ఎంటి సుబ్బారావు, డేగల కృష్ణమూర్తి, గొలిశెట్టి కృష్ణమూర్తి, పుప్పాల మల్లికార్జున్, మూర్తి, ఆంజనేయులు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

- **మండల అధ్యక్షుడు రమణారెడ్డి**
- **నూతనకల్ గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండలం నూతనకల్ గ్రామంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతనకల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 50 మందిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల అధ్యక్షుడు రమణారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో నాయకులకు కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుతుంది అని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు.

ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ తెలంగాణ అభివృద్ధి చేసేది కాంగ్రెస్ పార్టీ నేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప సామాన్య కార్యకర్తలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూకబ్జాలు చేస్తున్న మెదపని అధికారులు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి భూ కబ్జాదారుల పని పడతామని అన్నారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేసి మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి వజ్రేష్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు అశోక్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వరద రెడ్డి, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పోచయ్య, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్, మండల నాయకులు మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల పరీక్ష పత్రం లీక్ చేసి నిరసన



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ ఎస్ యుఐ కమిటీ ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ లైబ్రరిలో వినూత్నతంగా తెలంగాణ ఎన్నికల పత్రం లీక్ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్, హైదరాబాద్ అధ్యక్షులు అభిజిత్ యాదవ్ పాల్గొని తెలంగాణ ఎన్నికల పరీక్ష పత్రం లీక్ చేశారు. టీఎస్పీఎస్సీ నిర్వహించే పరీక్షల పత్రాల లీక్ పై వినూత్న నిరసన నిర్వహించారు. ఓయూ లైబ్రరీలో పరీక్ష పత్రాలను పంచిపెట్టి రేపు ఎగ్జామ్ కి ప్రిపేర్ అవ్వాలని చెప్పిన బల్మూరి వెంకట్ కోరారు. ఈకార్యక్రమంలో ఓయూ అధ్యక్షుడు, మేడ శ్రీను, క్రాంతి నాయక్,వికాస్, ప్రకాష్,ప్రశాంత్,పవన్, మణికంఠ గౌడ్,ఓయూ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



# పోలీసుల తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత

**మందమర్రి టౌన్, విశాల భారతి:** రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు చేస్తున్న విస్తృత తనిఖీల్లో భాగంగా భారీగా మద్యం పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం పట్టణ అదనపు ఎస్ఐ హరిశేఖర్ తన సిబ్బందితో కలిసి దొరల బంగ్లా ఏరియాలో వెహికిల్ చెకింగ్ చేస్తూ ఉండగా రామకృష్ణాపూర్ మల్లికార్జున్ నగర్ కి చెందిన సందీప్ కుమార్ సింగ్ కారులో అక్రమంగా మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకొని అతని వద్ద నుండి 1,36,630 రూపాయలు విలువ గల భారతీయ నిర్మిత విదేశీ మద్యం 690 క్వార్టర్ బాటిల్స్ ను, కారును సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై పి. చంద్రకుమార్ తెలిపారు.

# తాగుబోతుల తెలంగాణగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను రద్దు చేస్తాం... బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి..**



**చిగురుమామిడి, విశాల భారతి:** మాటల్లో బంగారు తెలంగాణ కేసీఆర్‌ది.. చేతల్లో మంచి తెలంగాణ నిర్మించే బాధ్యత బీజేపీది అని హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండల కేంద్రంలో ఆయన రోడ్ షో ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీని ఆశ్వీరదిస్తే.. ప్రధానమంత్రి మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. ఫలితంగా ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లోనే నియోజకవర్గంలోని అన్ని బెల్ట్ షాపులను రద్దు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, బిజెపి హుస్నాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ దివాకర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్, పైడిపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు, వంగర మల్లేశం, పొన్నం శ్రీనివాస్, అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు బుధర్తి మహేందర్, రఘునాథ చారి చంద్రశేఖర్, కందిశంకర్, విశ్వకర్మ మండల కన్వీనర్, గొల్లపల్లి చారి, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్, రాజమల్లు, సాయి ప్రశాంత్, గొల్ల సంపత్ తిరుపతి పెసరి హరీష్, యువమోర్చా మండల నాయకులు దాసరి హరికృష్ణ బొల్లి రమేష్ ప్రసాద్ అజయ్ రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.



# కార్మిక వర్గమంతా ఐక్యమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** రానున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక వర్గం అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ అధ్యక్షతన మంచిర్యాలలోని బైపాస్ రోడ్డులో గల హరిత ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జనక్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పనిగంటలు కనీస వేతనాలు సెలవులు, పనికి తగ్గ వేతనం సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గెస్ట్ లెక్చరర్ల సమస్యల పై చర్యలు తదితర అంశాలపై న్యాయం జరిగేలా ఐఎన్టియుసి పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవించి అమలు అయ్యేలా చేస్తామని అన్నారు. ఈ మధ్యనే సింగరేణి కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారని, దీని బట్టే కాంగ్రెస్ పార్టీ కార్మిక లోకానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మోడీతో చేతులు కలిపిన కేసీఆర్ ప్రైవేట్ రంగంలోని కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతూ మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలు పార్టీలలో పనిచేసిన దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ జనక్ ప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జే శంకర్రావు, కలవేన శ్యాం, దేవి భూమయ్య, భీమ్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీమ్ రవి, నాయకులు పోలంపల్లి చంద్రమోహన్, చీటీ చంద్రమోహన్, సంతోష్, చంద్రగిరి ఎల్లయ్య, వేణు, ఆటో యూనియన్, ప్రైవేట్ పాఠశాలల బస్ డ్రైవర్ల సంఘం, గన్ని బ్యాగ్స్ వర్కర్స్ సంఘం, ప్రైవేట్ ట్రక్ డ్రైవర్లు క్లీనర్ల సంఘం, ప్రైవేట్ లెక్చరర్ల సంఘం, గెస్ట్ లెక్చరర్ల సంఘం, మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం, గ్యాస్ వెల్డింగ్ వర్కర్ల సంఘం, క్లాత్ షోరూమ్స్ వర్కర్స్ సంఘం, హమాలీలు కూరగాయ వ్యాపారుల సంఘం, లారీ డ్రైవర్ల సంఘం తదితర సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.